

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# వార్త


## సోమశిల నీటిమట్టం



అనంతసాగరం, డిసెంబరు25 ,ప్రభాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 5671క్యూ సెక్కులవంతున వరదప్రవాహం నమోదైంది .జలాశయం పూర్తిసామర్థ్యం78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 74.361టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 200,ఎన్ఎఫ్సికి 100,పెన్నా డెల్టా0,కండలేరు వరద కాలువకు 2000 క్యూ సెక్కులు, పెన్నానదికి2650 క్యూసెక్కుల వంతున నీటినివిడుదలచేస్తున్నారు.ప్రస్తుతం100.085మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## నెల్లూరు టిడిపి కార్యాలయంలో

# అంబరాన్ని అంటిన సంబరాలు

### టీడీపీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన బీద రవిచంద్ర యాదవ్, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త -వైద్యం** టీడీపీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన బీద రవిచంద్ర యాదవ్, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి. రవిచంద్రకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్. మొదట ఎన్టీఆర్ విగ్రహానికి నివాళుల ర్పించిన నాయకులు, కార్యకర్తలు. రవిచంద్ర, వెంకటేశ్వర్లురెడ్డితో పాటు జిల్లా కమిటీలో వివిధ పదవుల్లో నియమితులైన నాయకులందరికి అభినందనలు వెల్లువ. జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. జిల్లా కార్యవర్గాన్ని అభినందించిన వారిలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కంభం విజయ రామిరెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, నెలవల సుబ్రహ్మణ్యం, వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జెడ్.శివప్రసాద్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి, ఏపీ కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, తాళ్ళపాక అనురాధ, గూటూరు మురళీ, కన్నబాబు, వి.కేశవ చౌదరి, మలిశెటిన వెంకటేశ్వర్లు, పీఎల్ రావు, అనుబంధ సంఘ నాయకులు, పాశం శేషయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.





## తిరుమలలో జిల్లా కలెక్టర్ శుక్ల ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 25, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తిరుమల దర్శనానికివెళ్లిన,సందర్భంగా అనుకోకుండా జిల్లా ప్రధాన న్యాయమూర్తి తిరుమలలో కలుసు కున్నారు. తిరుమలలో వేంకటేశ్వరస్వామి వారి దర్శనం సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ అనుకోకుండా కలుసుకున్నారు.

## మంత్రి ఆనంను కలిసిన బీద, చేజర్ల



**నెల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త -వైద్యం** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని నెల్లూరు జిల్లా టీడీపీ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీద రవిచంద్ర యాదవ్, చేజర్ల వెంకటేశ్వరురెడ్డిలు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంతపేటలోని ఆనం నివాసంలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో టీడీపీ బలోపేతంపై చర్చ. బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి ఆనం.

## క్రిస్మస్ శాంతికి సద్భావనకు ప్రతీక : పొంగూరు రమాదేవి





**నెల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త -వైద్యం** క్రిస్మస్ అనేది విశ్వ వ్యాప్తమైన పండుగ అని ఇది శాంతికి, సద్భావనకు ప్రతీక అని ఈ పర్వదినం ప్రజలందరి మనసుల్లో ప్రేమను, కరుణను పెంపొందించి.. సమాజంలో ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవికి ఘనంగా స్వాగతం పలికారు. అంతకముందు 13వ డివిజన్ యాలమవారి దిన్నెలోని పలు చర్చిలో కేక్ కట్ చేసి సంబరాలు చేస్తున్నారు. అనంతరం సంతపేటలోని సెయింట్ జోసెఫ్ క్యాథడ్రాల్ బిషప్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన సంప్రం(తెర మహోత్సవంలో) ఆమె పాల్గొన్నారు. అనంతరం ఎస్‌టీ మేరీస్ సిస్టర్స్ హోమ్ ని సందర్శించారు. అనంతరం ఆర్చి రోడ్డులోని ఓపెన్ బైబిల్ రీడింగ్ రూమును ప్రారంభించారు. అనంతరం డివిజన్ లోని మమిళా కార్యకర్తలు కుటుంబ సభ్యుల నివాసానికి వెళ్లి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రిస్మస్ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మనం కుటుంబ సభ్యులతో, స్నేహితులతో గడిపే సమయం చాలా విలువైనది. ఈ అనుబంధాలను మనం మరింత బలపరుచుకోవాలి, అలాగే గత సంవత్సరంలో జరిగిన మంచిని గుర్తుకు తెచ్చుకుంటూ, భవిష్యత్తుపై ఆశాభావంతో ముందుకు వెళ్లి శాంతి సంతోషాలతో నిండిన క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోకి కొత్త వెలుగును తీసుకురావాలని రమాదేవి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, ఇన్‌చార్జి51 వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి ప్రశాంతి, జనరల్ సెక్రటరీ కుమార్, మంగళం, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేష్, మహిళా, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పాయి జన్మదిన సందర్బంగా ఉజ్వల యోజన గ్యాస్ స్టౌవులు సిలిండర్లు పంపిణి



**బుచ్చి డిసెంబర్ 25 ప్రభాతవార్త** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పాయి శతజయంతి సందర్బంగా భారతీయ కిసాన్‌మోర్చ ఆద్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం అంబేద్కర్ భవన్‌లో ఉచితంగా ఉజ్వల యోజన గ్యాస్‌స్టౌవులు సిలిండర్లు పంపిణి చేశారు.ఈ సందర్బంగా వారు వాజ్‌పాయి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సురేంద్రరెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి చేవూరు వినయ్‌నారాయణ, భారత్ గ్యాస్ ఏజన్సీ డిస్టిబ్యూటర్ రాంబాబు, భారతీయ కిసాన్ మోర్చ సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ మర్రబోయిన అనిత,కిసాన్ మోర్చ డ్రైనేజ్ సెల్ కో కన్వీనర్ చల్లా హనుమారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి, బిజెపి అర్బన్ అద్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ రూరల్ అద్యక్షులు మనుహార్, జొన్నవా దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ కీలుకుప్ప శ్రీనివాస్, బ్యాంకు డైరక్టర్ మాచవరం శ్రీనివాసులు, నాయకులు సన్నపురెడ్డి అంకిరెడ్డి, పార్లపల్లి వెంకట మహేష్‌నాయుడు, యల్లాల శివప్రసాద్‌రెడ్డి, బిజెపినాయకులు బొందిలి శాలిని, జడపల్లి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సెంటినీర బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు



**కొడవలూరు,డిసెంబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని నార్త్‌రాజుపాలెం గ్రామం సెంట్నరీ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. మానవులు పాపములు కొరకు లోకానికి మనుష కుమారుడు రూపంలో ఈ లోకంలో జన్మించాడని, పాపం చేస్తే కడపట్టి ప్రభువైన యేసుక్రీస్తు శిలువ మరణ పునర్ధనం ద్వారా పాప క్షమాపణ విమోచన జరిగిందని హైదరాబాద్ నుండి విచ్చేసిన వాక్యపరిచయకులు ఎస్.తిమోతి పేర్కొన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ బహూకరణ బండి కిరణ్‌కుమార్, మాలినీదేవి అందజేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని క్రీస్తు జన్మదిన ఆరాధన, సంకీర్తనలు ఆలపిస్తూ తదుపరి కేకు కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెవరెండ్ జాకోట్‌సుదీర్, సంఘ ఛైర్మెన్ జోనతాన్, సంఘ సెక్రటరీ నెహెమ్యా, సంఘ ట్రెజర్ ప్రదీప్, సంఘ పెద్దలు గోని దయాకర్ తువ్వర ప్రవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు



**విడవలూరు,డిసెంబర్ 25 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసియున్న సాయినాధునికి గురువారం అర్చకులచే అభిషేకం, అర్చనలు వివిద రకాల అలంకరణ చేశారు. భజన భక్తమండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. ఆలయ ప్రాంగణంలో స్వామివారిని పల్లకిసేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మద్యాహ్నం మద్దిబోయిన శ్రీహరి జ్ఞాపకార్థంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాలకు ఉభయకర్తలుగా మద్దిబోయిన ప్రవీణ్‌కుమార్, స్వాతి దంపతులు వ్యవహరించారు.

## రోజురోజుకు ఉధృతం చేస్తున్న నిరసన కారులు



**కలువాయి డిసెంబర్ 25 ప్రభాతవార్త** ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లా గూడూరు డివిజన్ పరిధిలోకి మార్చేందుకు ప్రభుత్వం నుండి విడుదలైన గెజెట్‌ను తెలుసుకొని వ్యతికేఖిస్తు కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే,ఆత్మకూరు డివిజన్ పరిధిలోనే కొనసాగేలా ప్రభుత్వం నుండి సానుకూల మైన స్పందన రావాలని అన్ని వర్గాల ప్రజలు కలువాయి మండలంలో గత 25 రోజుల నుండి చేస్తున్న నిరసనలు ,నిరాహారదీక్షలు రోజురోజుకి ఉధృతమౌతున్నాయి. స్దానిక బస్టాండ్ సెంటర్ నందు ఏర్పాటు చేసినరిలే నిరాహారదీక్ష, గురువారానికి 17 వ రోజుకు చేరింది. అదే విధంగ గ్రామంలోని యువకులు పెద్దఎత్తున ర్యాలీలు నిర్వహించిసేవ్ కలువాయి అంటు నినాదాలతో తిరుపతి మాకొద్దు నెల్లూరు జిల్లానే ముద్దు అంటు గ్రామంలో హోరెత్తించారు.ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మాప్రాంత వాసులకు న్యాయం చేయాలని నిరసన కారులు ఆవేదన వ్యక్త చేస్తున్నారు.




## తుపాన్ల పేరుతో అవినీతి : కాకాణి ధ్వజం



**మనుబోలు డిసెంబర్ 25ప్రభాతవార్త** తుపాన్ల పేరుతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి 17కోట్లు పైగా అవినీతికి పాలు పడ్డాడని మాజీ మంత్రి వైసిపి జిల్లా అద్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. గురువారం మనుబోలు మండలకేంద్రంలోని వైసిపి కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతు మెంథా తుపాన్ నేపద్యంలో ఒకే పనికి రకరకాల బిల్లులతో అవినీతికి పాలుపడ్డారని అన్నారు. దమ్ము ధైర్యం ఉండే సిబిఐ విచారణకు సిద్దమా అని ఆయన సవాల్ విసిరారు.త్వరలోనే వైసిపి ఆద్వర్యంలో గ్రామాలలో ఇరిగేషన్ పనలపై గ్రామ సభలు నిర్వహించి కరపత్రాలు ముద్రిస్తామన్నారు. రైతులకు మొలకెత్తిన విత్తనాలు ఇచ్చారని అవి మొలకలు కూడా రావడం లేదని ఆయన ఆరోపించారు. తప్పుని ఖండిస్తే రాజకీయం పరంగా ఎదుర్కోవసింది పోయి వారిపై కేసులు పెట్టడం ఎక్కడ చూడలేదన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి వజ్రమ్మ,వైసిపి నాయకులు మండల కన్వీనర్ బోమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, స్టేట్ సెక్రటరీ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి ,దాసరి బాస్కర్ గౌడ్,ముంగర రవీంద్రరెడ్డి, సురపనేని కిషోర్, నాయుడు కోసూరు కోటేశ్వరగౌడ్, కుడుమల చంద్రశేకర్‌గౌడ్, దాసరి మహేంద్రవర్మ, తుపాకుల గిరి,చలచల దయాకర్, కనిమల మల్లికార్జున, గురువిందపూడి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలోని రాపూరు మండలాన్ని వుంచాలంటూ తీవ్రమైన ఉద్యమం

### ..దీక్ష శిబిరం వద్దకు పలు వర్తక,ఉద్యోగ, కార్మిక సంఘాల మద్దతు



**రాపూరు,డిసెంబరు 25 ప్రభాతవార్త** రాపూరు మండలాన్ని ఇప్పుడు వున్న విధంగానే నెల్లూరు జిల్లాలోనే కోనసాగించాలంటూ రాపూరు జాయింట్ యాక్షన్ కమిటీ గత వారం రోజులుగా చేస్తున్న దీక్షలు గురువారం నాడు తీవ్రతరం దాల్చాయి. రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కోనసాగించాలంటూ చేస్తున్న దీక్షలకు ఇప్పటికే తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ పెంచలకోన దేవస్థానం ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డిలు మద్దతు ప్రకటించారు. ఇందులో బాగంగా ఇప్పటికే వారు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు, రాష్ట్ర దేవాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి రాపూరు మండలాన్ని నెల్లూరులోనే వుంచేలా ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి, జిల్లాల పునర్విభజన సబ్ కమిటీ దృష్టికి తీసుకోని వెళ్లి రాపూరును యధాతదంగా నెల్లూరులోనే వుంచేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాలను సమర్పించారు. తాజాగా గురువారం రాపూరును నెలూరు జిల్లాలోనే కోనసాగించాలంటూ చేస్తున్న దీక్షలకు రాపూరులోని వర్తక,వ్యాపారులు, ప్రింట్ అండ్ ఏలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,పట్టణంలోని పలువురు ప్రవేటు వైద్యులు, ఆర్‌యంపీ వైద్యులు,భవన నిర్మాణ కార్మిక సంఘాలు, ఏలక్ట్రిషియ న్ వర్కర్స్ అసోషియేషన్, మోటర్ యూనియన్ అషోసియేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలైన యూటిఎఫ్, ఎపిటిఎఫ్ సంఘాలు, హామాలి వర్కర్స్, ఆటో డ్రైవర్‌ల యూనియన్ సభ్యులు, రిటైర్డ్ ఏంప్లాయిస్ యూనియన్‌లు వారి పూర్తి మద్దతు తెలుపుతూ తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లా ముద్దు అంటూ నినాధాలు చేశారు. దీంతో ఇప్పటి వరకు కాస్తా మందకోడిగా వున్న ఉద్యమం చెన్ను సోద రులైన చెన్ను తిరిపాల్ రెడ్డి, చెన్ను అశోక్ రెడ్డిల రాకతో ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు, ఈ ఉద్యమానికి మద్దతు తెలుపుతూ ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయమైన పోరాటాన్ని గుర్తించి రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కోనసాగించాలంటూ వారు కోరుతున్నారు.




## ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానం



**నెల్లూరు డిసెంబర్ 25 ప్రభాతవార్త వైద్యం** : వాతావరణంలో సహజంగా మార్పులు ఏర్ప డిన ప్పుడు , ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపి వివిధ రకాల వ్యాధులు సంభవించే అవకాశం ఉన్న దృష్ట్యా , రక్త కొరత ఏర్పడుతుందని అలాంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రక్తదాతలు , యువత విధిగా రక్తదానం చేయాల్సిన అవసరం ఉందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి సురేష్ కుమార్ జైన్ తెలిపారు . అత్యవసరమైన పేషెంట్ కు రక్తం అందించేందుకు నెల్లూరులోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో ఆయన 60వ సారి ప్లేట్లెట్స్ దానం చేశారు. మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ మిత్రులకు బంధువులకు రక్తదానం మీద అవగాహన కల్పించి , వారిని రక్తదాతలుగా చేసి సమాజానికి మేలు జరిగే కార్యక్రమాల్లో పాల్గొనేలా చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కోఆర్డినేటర్ బయ్యా ప్రసాద్ , మోటివేటర్ సాయిరాం మరియు సిబ్బంది పాల్గొన్నారు .

## రజక సేవాసంఘం అభివృద్ధికి కృషి

**కందుకూరు డిసెంబరు 25 ప్రభాతవార్త** : కందుకూరు రజకసేవాసంఘం అభివృద్ధికి కృషిచేయాలని పలువురు తీర్మానించారు.గురువారం పట్టణంలోని రజకపాలెంలో ఆ సంఘసమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఉపాధ్యాయసంఘనేత కొచ్చర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశానికి రజకసంఘం సీనియర్ నేత కొచ్చర్ల కొండయ్య,బీటీఏ ఉపాధ్యాయసంఘ రాష్ట్రనేత కె.మోహన్‌రావు,రిటైర్డ్ ఎంపీడీవో కె.మాలకొండయ్య ,యల్లమంద, శ్రీనివాసరావు,కొచ్చర్ల మాలకొండయ్యతోపాటు పలువురు ఉద్యోగులు హాజరై పలు సలహాలు సూచనలు చేశారు. ప్రదానంగా వక్తలంతా మాట్లాడుతూ స్తబ్ధతగా ఉన్నసేవాసంఘ కార్యక్రమాలను బలోపేతం చేయాలని సూచించారు.సంఘ పునర్నిర్మాణంతోపాటు రిటైర్డ్ ఉద్యోగుల సన్మానం, సంక్రాంతికి ముగ్గులపోటీలు నిర్వహించాలని సూచించారు.అడహక్ కమిటీ ద్వారా పలు పనులు చక్కబెట్టాలని సూచించారు.ఇందుకోసం బీమవరపు బుచ్చయ్య,కోవూరు మాలకొండయ్య, కామేపల్లి రమణ య్య తదితరులకు బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో టీచర్లు యల్లమంద, బీమవరపు వెంకటేశ్వర్లు ప్రసాద్,సుబ్బారావు, కొచ్చర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమస్తాన్‌రెడ్డి ఉత్తరక్రియలకు హాజరైన మంత్రి



**ఆత్మకూరు ,డిసెంబరు25,ప్రభాతవార్త** : ఆత్మకూరు మండలంలోని రావులకొల్లు గ్రామ పెద్ద రామిరెడ్డి పెద్ద మస్తాన్‌రెడ్డి ఇటీవల స్వర్గస్తులయ్యారు. గురువారం ఆయన ఉత్తరక్రియలకు రాష్ట్ర దేవాదా య-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. ఆయన మస్తాన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మస్తాన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నలిశెట్టి కి 'ఆనం' ఘన నివాళి



**ఆత్మకూరు ,డిసెంబరు25,ప్రభాతవార్త** : ఆత్మకూరు మాజీ మండల ఉపాధ్యక్షుడు, పట్టణ ప్రముఖుడు అయిన నలిశెట్టి శ్రీనివాసులు (కూరగాయల శీనయ్య) ఆకస్మిక మరణం బాధాకరమని రాష్ట్ర దేవాదాయ -ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన నలిశెట్టి శీనయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి , ఆనం కుటుంబానికి ఎంతో నమ్మకస్తుడిగా,ఆత్మీయుడిగా మెలిగిన నలిశెట్టి శీనయ్య అకాల మరణం తీవ్ర విచారకరమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకూరు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆత్మకూరులోని శీనయ్య నివాసానికి వెళ్ళి శీనయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి అన్ని విధాల తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి 'ఆనం'



**ఆత్మకూరు ,డిసెంబరు25,ప్రభాతవార్త** : ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరామర్శించారు. చంద్రారెడ్డి తల్లి లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ సందర్భంగా మంత్రి గురువారం చంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివరామానాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఆనం



**ఆత్మకూరు ,డిసెంబరు25,ప్రభాతవార్త** : మండలంలోని అప్పారావుపాళెంకు చెందిన సీనియర్ నాయకుడు , శివరామానాయుడు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి గురువారం అప్పారావుపాళెంకు వెళ్ళి శివరామానాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం శివరామనాయుడు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూ తిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూగ జీవి పట్ల మానవత్వం చాటుకున్న కార్యదర్శి



**వింజమూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త** : మూగ జీవి పట్ల వింజమూరు పంచాయతీకార్యదర్శి మానవత్వం చాటుకుని పంచాయతీ ప్రజల ప్రశంసలు పొందారు. నడిమూరులో ఒక కోతి మిద్దెపై ఉండి మరో మిద్దె మీదకు దూకుతూ ప్రమాదవశాత్తు చాలా ఎత్తు నుండి కిందకి పడిపోవడంతో కోతి అరుపులు విన్న ఆ ప్రాంత యువత స్పందించి విషయాన్ని పంచాయతీ కార్యదర్శి కే.రామారావుకు తెలపడంతో వెంటనే కార్యదర్శి కోతికు ప్రథమ చికిత్స చేయించి తన సొంత నిధులతో వాహనాన్ని ఏర్పాటు చేసి నెల్లూరు ప్రభుత్వ పశువైద్యశాలకు తరలించారు మూగ జీవి పట్ల ఎంతో ప్రేమానురాగాలు కలిగి మానవతా విలువలను వెలుగరించిన విజయమూరు డిప్యూటీ ఎంపీడీవో , పంచాయతీ ఈవో కే.రామారావు , పంచాయతీ ప్రజలు అభినందిస్తున్నారు.

## కోడిపందాలు స్థావరంపై పోలీసులు దాడులు



**దగదర్తి, డిసెంబర్ 25, ప్రభాతవార్త** : దగదర్తి పోలీసు స్టేషన్ కి రాబడిన సమాచారం మేరకు దగదర్తి మండలం కామినేనిపాలెం అటవీ ప్రాంతంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారని తెలుసుకొని ఎస్సై జంపని కుమార్ పోలీసు సిబ్బందితో స్థావరంపై దాడులు నిర్వహించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి ఒక కోడిని, రూ.1120 నగదును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సై జంపని కుమార్ మాట్లాడుతూ దగదర్తి మండలంలో కోడిపందాలు పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**దగదర్తి, డిసెంబర్ 25, ప్రభాతవార్త** : దగదర్తి మండలంలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలలోని చర్చిలు రంగు రంగుల విద్యుత్ దీప కాంతులతో మెరిసి పోయాయి. ఈ వేడుకలతో చర్చిలలో పండుగ వాతావరణం నెలకొంది. చర్చిలలో కేకులను కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఉదయం నుండే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా గ్రామాల పాస్టర్లు వాక్యోపదేశము చేశారు.

## ముక్కోటి ఏకాదశి దర్శన ఏర్పాట్లపై సమావేశం

**బిట్రగుంట, డిసెంబర్ 25, ప్రభాతవార్త** : బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 30వ తేదీన ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లపై 27వ తేదీన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆరవ రాధాకృష్ణ తెలిపారు. ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరైన నేపథ్యంలో ఎలాంటి భద్రత లోపాలు ఉండకూడదనే ఉద్దేశంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఇందులో కావాలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు పలువురు హాజరు కానున్నారని ఆయన తెలిపారు.

## రంగారావును పరామర్శించిన గూడ



**వింజమూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ కలిగిరి సొసైటీ చైర్మన్ కలిగిరి వెంకట సొసైటీ రంగారావును గూడా నర్సారెడ్డి స్థానిక నేతలతో కలిసి పరామర్శించారు. రంగారావు ఇటీవల గుండెకు స్టంట్ వేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను గురువారం గూడా నర్సారెడ్డి స్వయంగా ఆయన దగ్గరకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. మనసు నందు ఆలోచనలు లేకుండాఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ఉపాధ్యక్షులు మంచాల శ్రీనివాస నాయుడు,పట్టణ అధ్యక్షుడు గురజాల గోపినాయుడు, కేవీస్ నాయుడు, దాసరి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## శ్రీసేవా నాదం ట్రస్టు ఆద్వర్యంలో స్వీట్స్ పంపిణి



**మనుబోలు డిసెంబర్ 25 ప్రభాతవార్త** : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా శ్రీసేవా నాదం ట్రస్టు పౌండర్ మాచిరెడ్డి శ్రీనాద్‌రెడ్డి ఆదేశాలమేరకు మనుబోలు గ్రామంలోని నాలుగు చర్చలకు 800 స్వీట్స్ బాక్స్‌ల పంపిణి కార్యక్రమం ట్రస్టు సభ్యులు నిర్వహించారు.అంబేద్కర్ నగర్ చర్చి బిషప్ పీటర్‌పాల్ మాట్లాడుతు శ్రీనాద్‌రెడ్డి మనుబోలు గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో ముందుంటూరు. అని మరియు నిరుద్యోగి లేకుండా చూడలని ఆయన ఆకాంక్షిస్తున్నారని ఆయన కోరిక నెరవేరాలన ప్రార్థన చేశారు. మరియు సియోను చర్చి పాథర్ ప్రాంక్లిన్ మరియు సిమోను చర్చి పాదర్ ప్రాంక్లిన్ మరియు ఏసు సజీవ స్వరం చర్చి రివరెండ్ ఏ లాజరస్ మాట్లాడుతు ఆ ప్రభువు కృప మరియు దీవెనలు శ్రీనాద్‌రెడ్డి మీద ఉండాలని ఆయన ఇంకా మనుబోలు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలకు నాంది పలకాలని వారు కోరుకున్నారు. అన్ని చర్చిలలో స్వీట్స్ పంపిణి చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమాలలో ట్రస్టు సభ్యులు శ్రీనాద్‌రెడ్డి, అభిమానులు పాల్గోన్నారు.

## శ్రీఅంకమ్మతల్లి ఆలయానికి దాతల విరాళాలు



**కందుకూరు డిసెంబరు 25 ప్రభాతవార్త** : కల్లూరి విజయ్ రూ 51,116/లు,చీదెళ్ళ వెంకటేశ్వర్లు రూ 25,116/లు విరాళాలు కందుకూరు,కలంకౌంటర్, కందుకూరు గ్రామ దేవత శ్రీ అంకమ్మతల్లి అమ్మవారి ఆలయ అనివేటి మండప నిర్మాణ పనులు గత కొంతకాలంగా నిర్వహి స్తున్నరు.ఇందుకు భక్తుల విరాళాల పరంపర కొనసాగు తుంది. ఇందులో బాగంగా కల్లూరి విజయ్ కుమార్ ధర్మపత్ని మమత రూ 51,116లు, చీదెళ్ళ వెంకటేశ్వ ర్లు,కృష్ణకుమారి,చీదెళ్ళ సుబ్బయ్య ప్రభావతిలు రూ 25,116లు విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు, మంచి రాజు మురళీమోహన్ కు అందజేశారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆకాంక్షించారు.

## ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు



**వింజమూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త** వింజమూరు మండలంలో గురువారం క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు చర్చిలలో పాస్టర్ల ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు బోధనలు చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వింజమూరు బీసీ కాలనలోని షియోను ప్రార్థన మందిరంలో పాస్టర్ రెవ డాక్టర్ మేలింగ రత్నం చాకలి కొండ రోడ్డులోని ఫిలడెల్ఫియా చర్చి నందు పాస్టర్ ఎస్.డేవిడ్, తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు పాస్టర్ జోసెఫ్ ఆధ్వర్యంలో ప్రార్ధనలు జరిపారు. అలాగే పరిశుద్ధాత్మ క్రైస్తవ ప్రార్ధన మందిరం అశోక్ నగర్ నందు పాస్టర్ యోనా ఆద్వర్యంలో స్థానిక బీజేకేఆర్ఎస్టీ కాలనీ నందు పాస్టర్ ప్రభుకుమార్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల పాస్టర్లు సందేశం ఇస్తూ యేసు క్రీస్తు ప్రపంచ మానవాళికి ప్రేమానురాంగం ఆప్యాయతను పంచిపెట్టారని కష్టాలలో ఉన్న వారికి నేనెప్పుడూ తోడుగా ఉంటానని తన కష్టాలు పడుతూ ప్రజల కష్టాలు తీరుస్తూ ఉంటాడన్నారు. క్రిస్మస్ సందర్భంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు వింజమూరు మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, స్థానిక నేతలతో కలిసి పలు చ్చిలను సందర్శించి ప్రభువు సేవకులతో మమేకమై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాస్టర్ల జీవిత సమస్యలను గమనించి క్రిస్మస్ సందర్భంగా 5000 రూపాయలను అందించారన్నారు. అదే విధంగా సంవత్సరం మొత్తం 60 వేల రూపాయలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరు కూడా పండుగ సమయంలో ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తన సొంత ఖర్చుతో ప్రతి చర్చికి మిఠాయిలు అందజేశారని ఈ పండుగని ఎంతో ఆనందదాయకంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఎస్ నాయుడు, కేవీస్ నాయుడు, సీహెచ్ వసంతరావు, భోజనపు ఆనందం, శేషయ్య, పెంచలరావు, గూడా నవీన్, స్థానిక ప్రభువు సేవకులు తదితరులు ఉన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా చీరలు పంపిణీ



**వింజమూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త** : వింజమూరు పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ నందు గల పరిశుద్ధాత్మ ప్రార్ధన మందిరంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. యేసుక్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకుని పాస్టర్ ఏసుదాసు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. సుమారు 50 మంది మహిళలకు ఈ చీరలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభువైన యేసు క్రీస్తు ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని అన్నారు. ఇతరులకు సహాయం చేయడం కనీస మానవతా ధర్మమని ఆయన సూచించారు. ఆయన మార్గంలో ఉన్న నడుస్తూ పేదవారైనా మహిళలు పండుగ సమయంలో సంతో షంగా ఉండాలని ఉద్దేశంతో ఈ చిన్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం కన్వీనర్ గూడా నర్సా రెడ్డి మండల ఉపాధ్యక్షులు మంచాల శ్రీనివాస్ నాయుడు, వింజమూరు పట్టణ అధ్యక్షులు గురజాల గోపి నాయుడు, కేవీస్ నాయుడు, గూడ నవీన్, పెంచలరావు, స్థానికులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా చేజర్ల చర్చిలో క్రిస్మస్ పండుగ వేడుకలు



**చేజర్ల డిసెంబర్ 25 ప్రభాతవార్త** : మండలకేంద్రమైన చేజర్ల గ్రామంలో ఉన్న చర్చిలో గురువారం క్రిస్మస్ పండుగ వేడుకలు సోదరిమణులు ఘనంగా జరుపుకున్నారు. చర్చిలో పాస్టర్ క్రాంతి కుమార్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుకున్నారు. క్రిస్మస్ కేకును కట్ చేయడం జరిగింది. పేదవారికి బట్టలు పంపీణి చేయడం జరిగింది. అనంతరం పాస్టర్ మాట్లాడుతు ప్రేమ ,కరుణ,త్యాగం, దాతృత్వం వంటి వాటి ద్వారా శాంతియుత మార్గాన్ని ప్రభువు ఏసు క్రీస్తు మానవాళికి అందించారని ఆయన జీవితం మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. జీసెస్ తన జీవితం ద్వారా సన్మార్గాన్ని బాటు వేశారని ఆయన బోధనలు ఆచరణీయమని క్రిస్మస్ అందరిలోని సంతోషం నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కరుణామయుడైన ప్రభువు ఏసు దీవెనలు అందరికి లభించాలని ఈక్రిస్మస్ అందరికి సంతోషాన్ని,ప్రశాంతతను పంచాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. మడపల్లి, యన మదల, గొల్లపల్లి పలు గ్రామాలలో క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలందరు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో క్రిస్మస్ సోదరీమణులు,క్రిస్మస్ సోదరులు చిన్నపిల్లలు, పెద్దలు పాల్గోన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గోన్న మైనార్టీ కార్పోరేషన్ డైరక్టర్ సల్మాసిరిన్



**చేజర్ల డిసెంబర్ 25 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని పెళ్ళేరు గ్రామ చర్చిలో క్రిస్మస్ పర్వదినం వేడుకల్లో ప్రజలతో కలిసి ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరక్టర్ షేక్ షల్మాన రియన్ గురువారం పాల్గోన్నారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రార్ధనలకు హాజరైన సోదరీమణులు చిన్న పిల్లలతో కలిసి కేకు కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సల్మాసిరిన్ మాట్లాడుతు ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగను ప్రజలందరు ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు.క్రీస్తు ప్రభువు మానవాళికి శాంతి సమానత్వపు సందేశాన్ని అందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కుడు మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి , టిడిపి మండలాద్యక్షులు షేక్ సిరాజుద్దీన్,రావి లక్ష్మీ నరసారెడ్డి ,పాస్టర్ బడిగి రవీంద్ర, క్రైస్తవ సోదరీమణులు గ్రామస్తులు పాల్గోన్నారు.

## కండలేరులో 60.690 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రావూరు),డిసెంబరు25 ప్రభాతవార్త** : మండలంలోని కండలేరు జలాశయంలో గురువారం ఉదయానికి 60.650 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు.సోమశిల..కండలేరు వరద కాలువ ద్వారా 1600 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వస్తుండగా జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 100 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 960 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1110 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయికి ఘన నివాళులు

**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త** : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మిడతల రమేష్ ఆ పార్టీ రాష్ట్ర మహిళా నేత కందికట్ల రాజేశ్వరి తదితరులు పార్టీ కార్యకర్తలతో కలిసి నెల్లూరులోని హరినాథపురం జంక్షన్‌లో ఉన్న భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడారు.

## రిటైర్డ్ ఉర్దూ టీచర్ హనీఫ్ మృతి తీరని లోటు



**ఉదయగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త** : ఉదయగిరికి చెందిన ప్రముఖ వ్యక్తి షేక్ మహమ్మద్ హనీఫ్ ఖాలిది(78) బుధవారం రాత్రిఅకస్మాత్తుగా మృతి చెందగా గురువారం నాడు అంత్యక్రియలు ఘనంగా జరిపి షబ్బీర్ కాలనీ సమీపంలోని ఆస్తానా చిష్టియాలో ఖననం చేశారు. గత కొంత కాలంగా ఆయన డయాలసిస్ వ్యాధి వల్ల అనారోగ్యంతో బాధపడుతున్నారు. బుధవారం రాత్రి హఠాత్తుగా ఆరోగ్యం క్షీణించడంతో ఉదయగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడే మృతి చెందారు. ఆయన మృతితో వందలాది మంది శిష్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఆయన మృతి ఉదయగిరి ప్రాంత ప్రజలకు తీరని లోటు పట్టణ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు. అనేక ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు.

## ప్రార్ధనా మందిరాలకు స్వీట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఉదయగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త** : పవిత్ర క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ నియోజకవర్గంలోని అన్ని ప్రార్ధన మందిరాలకు గురువారం స్వీట్లు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మానవాళి కోసం జీసస్ చేసిన త్యాగాలకు ప్రతీకైన క్రిస్మస్ పండుగకు ఇతర రాష్ట్రాల్లో ఉన్న వలస వాసులు సైతం తరలి గ్రామాలకు వచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉదయగిరి తెలుగుదేశం మండల కన్వీనర్ బయన్న యాదవ్ ,బొజ్జ నర్సింహులు, పెద్ద వెంకటయ్య, పాస్టర్ జాషువా, ఓబుల్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు, నరసింహ సంఘ కాపరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి వేడుకలు



**ఉదయగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన ఉదయగిరిలో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వందో జయంతి వేడుకలు ఉదయగిరి పాత బస్టాండ్ నందు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన చేసిన సేవలు సంస్కరణలు కొనియాడారు. బుధవారం వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలలో భాగంగా ఉదయగిరి మండలంలో గల మల్లారెడ్డిపల్లి గిరిజనులకు బీజేపీ పార్టీ నాయకులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్ణ చతుర్భజి ఐదు మహా నగరాలకు 4 లైన్ల రహదారిని ప్రతి పల్లెకు సడక్ రోడ్లను భారతదేశంలోని నదులు అనుసంధానాన్ని ఘనత ఆయనకే చెందుతుందని అలాగే ప్రతి ఇంటి మహిళ దీపం పథకాన్ని వర్తింపజేసిన ఘనత వారికే దక్కుతుందని అలాగనే టెలి కమ్యూనికేషన్ రంగంలో దేశం మొత్తం విస్తరింపచేసిన ఘనత వారికి చెందుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు పాలుగుళ్ల విజయలక్ష్మీ, మండల ఇన్‌చార్జి హరిగోపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మూలే మాధవరెడ్డి, మరో ప్రధాన కార్యదర్శి శ్రీహరి, మండల ఉపాధ్యక్షుడు కార్తీక్, సుధీర్, ఉదయగిరి నియోజకవర్గ సోషల్ మీడియా ప్రముఖులు పాలుగుళ్ల నారాయణరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంగంలోని షిలోహు ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ ప్రార్ధనలు



**సంగం డిసెంబర్ 25 ప్రభాతవార్త** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సంగం రాళ్ళ చెలికలోని షిలోహు ప్రార్ధన మందిరంలో క్రీమ్ స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో ఆ సంస్థ అధ్యక్షులు డాక్టర్ తడిసిన ఇజ్రాయల్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. క్రీస్తు సందేశాన్ని వినిపించారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.2026 నూతన సంవత్సరంలో తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రైస్తవ సోదరిమణులు పాల్గోన్నారు.

## వీరారెడ్డిపల్లి చర్చి నందు క్రిస్మస్ వేడుకలు



**ఉదయగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త** : ఉదయగిరి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి చర్చి నందు క్రిస్మస్ వేడుకలు బుధవారం పాస్టర్ అబ్రహం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ కాలనీ చర్చి నందు క్రిస్మస్ వేడుకలు పాస్టర్ జడ అబ్రహం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలలో ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఉదయగిరి మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ పాల్గొని గ్రామ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి, కాకర్ల ట్రస్టు తరుపున కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చర్చిలలో సంఘ కాపరులు ప్రార్ధనలతో అట్టహాసంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**వలేటివారిపాలెం, డిసెంబర్ 25, ప్రభాతవార్త** : మండలంలోని పలు గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్చిలలో పాస్టర్లు ఏసుక్రీస్తు గురించి ప్రవచనాలను తెలియజేశారు. చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. క్రైస్తవ సోదరులు విందుకు తమ ఇంటికి హిందువులను ఆహ్వాని ంచారు.

## ఆత్మకూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ఆత్మకూరు,డిసెంబరు25,ప్రభాతవార్త** : ఆత్మకూరు పట్టణంలో గురువారం క్రిస్టియన్ సోదరులు మేరి క్రిస్మస్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పట్టణంలోని అన్ని చర్చిలను సర్వాంగ సుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్రార్ధనలను నిర్వహించారు. పేదలకు బట్టలను, దుప్పట్లను పంపిణీ చేశారు. ఆత్మకూరు మండలంలోని ఆయా గ్రామాల్లో కూడా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఆత్మకూరులో ఘనంగా అటల్‌బీహారి వాజ్‌పాయి జయంతి వేడుకలు



**ఆత్మకూరు,డిసెంబరు25,ప్రభాతవార్త** : ఆత్మకూరు పట్టణంలో గురువారం బిజెపి పట్టణ అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని, భారతరతన, యుగపురుషుడు అయిన అటల్ బీహారి వాజ్‌పాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంతోష్‌కుమార్ మాట్లాడుతూ అటల్‌బీహారి వాజ్‌పాయి దేశభక్తి, పరిపాలనా దక్షత, ప్రజా సేవ పట్ల ఆయనకున్న అంకితభవాన్ని గురించి వివరించారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య విలువలు, అంతర్జాతీయంగా భారత్ గౌరవం పెంచిన నాయకుడు వాజ్‌పాయి అని కొనియాడారు.దేశం మొదట- పార్టీ తర్వాత - వక్తి చివర అనే వాజ్‌పాయి స్ఫూర్తిదాయకమైన భావజ.ఆలాన్ని ప్రతి కార్యకర్త జీవితంలో అమలు చేయాలన్నారు. ప్రస్తుతం యువత అటల్ జీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశనిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా కార్యదర్శి కరటంపాటి సుధాకర్, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందుకూరు ఆర్టీసీ డిపోలో షాపింగ్ కాంప్లెక్స్‌నిర్మాణం



**కందుకూరు డిసెంబరు 25 ప్రభాతవార్త** : కందుకూరు ఆర్టీసీ డిపోప్రాంగణంలో షాపింగ్ కాంప్లెక్ నిర్మాణపనులు త్వరితగతిన పూర్తిచేయనున్నట్లు కాంట్రాక్టర్ పిడికిటి వెంకటేశ్వర్లు తెలిపారు. కందుకూరు ఆర్టీసీ డిపోను దశాబ్దాల కిందట నిర్మించినప్పటికిని ప్రయాణికులుకు అవసరమైన వనరులు లేవు.దీంతో గత 5నెలలు కిందట డిపోలో షాపింగ్‌కాంప్లెక్స్ ఏర్పాటుకు ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది.ఇందుకు అవసరమైన నిర్మాణాలు పూర్తిచేసేందుకు సదరు స్థలాన్ని 15ఏళ్లపాటు లీజుకు ఇవ్వడానికి నిర్ణయించింది.ఇందుకు నెలకు సుమారు రూ.2.5లక్షలు చెల్లించాలని నిర్దేశించింది.ఈ మేరకు టెండరు పిలిచింది.దీనితో కందుకూరు పట్టణానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లుకు టెండరు ఖరారైంది. ఈ మేరకు ఆయన పనులు ప్రారంభించారు.పలు గదులు ఏర్పాటుతో షాపింగు కాంప్లెక్స్‌పనులు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు త్వరితగతిన పూర్తిచేయనున్నట్లు తెలిపారు.ఇందులో సుమారు 2కోట్లకిపైగా నిధులు వెచ్చించి పనులు చేపట్టినట్లు తెలిపారు.రూములుతోపాటు రెస్టారెంట్,సమావేశం హాలు తదితర వసతులు ఏర్పాటుకు అవకాశం ఉందని ఆయన వివరించారు.ఈ నిర్మాణ పనులు పూర్తియితే ప్రయాణికులకు సౌకర్యవంతంగానూ, ఆర్టీసీకి లాభదాయకంగానూ ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రశాంత్ భౌతిక కాయానికి ఏపీ ఆర్ఎస్ఏ ఘన నివాళులు

**– ప్రశాంత్ కుటుంబనికి అన్నివేళలా అండగా ఉంటాం ఏపీ ఆర్ఎస్ఏ జిల్లాశాఖ**



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన వాడపల్లి ప్రశాంత్ భౌతిక కాయాన్ని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసి యేషన్ నెల్లూరు జిల్లా శాఖ నాయకులు సందర్శించి, అసోసియేషన్ పక్షాన జిల్లా నాయకులు బి మురళి, సతీష్ బాల కోటమ్మమట్టి ఖర్చులకు 10,000 నగదు అంది ంచారు. అన్నివేళలా వారి కుటుంబానికి అండగా అసోసి యేషన్ ఉంటుందని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కేసులు తప్పవు

**– ఎస్ఐ వీరేంద్రబాబు హెచ్చరిక**



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** మండల పరిధిలో కోడిపందాలు, జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా, వాటిలో పాల్గొన్నా కఠిన చర్యలు తప్పవని తోటపల్లి గూడూరు ఎస్ఐ వీరేంద్రబాబు హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడిపందాలు చట్టవిరుద్ధమైనవని, ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్తించే చట్ట విభాగాలు కోడిపందాలు నిర్వహించడం, పందెంలో పాల్గొనడం నేరమని పేర్కొంటూ, పట్టుబడిన వారిపై ఐపీసీ సెక్షన్ 188 (ప్రభుత్వ ఆదేశాల ఉల్లంఘన), ఐపీసీ సెక్షన్ 34 (సామూహిక నేర బాధ్యత), ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ – 1974 ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు. శిక్షలు – జరిమానాలు కోడిపందాల్లో ఉపయోగించిన కోళ్ల స్వాధీనం, వాహనాలు, నగదు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రేక్షకులకూ నేరమే కోడిపందాలు నిర్వహించే వారితో పాటు, పందెం స్థలంలో వీక్షకులుగా ఉన్నవారిపై కూడా కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ స్పష్టం చేశారు. చూస్తే సరిపోదు చట్టం దృష్టిలో అది కూడా నేరమే అని అన్నారు. గ్రామస్తులు సహకరించాలి గ్రామాల్లో కోడిపందాలు, జూదం జరుగుతున్న సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం మండలంలో శాంతియుత వాతావరణం కొనసాగించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, చట్టాన్ని అతిక్రమించే వారిపై ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వీరేంద్రబాబు తేల్చి చెప్పారు.

## బీదకు అభినందనలు తెలిపిన మండల నేతలు



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండల తెలుగుదేశం పార్టీ నేతలు నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులు బీద రవిచంద్ర యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడంపై విస్తృతంగా సమాలో చనలు నిర్వహించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన కార్యాచరణ, భవిష్యత్ రాజకీయ కార్యక్రమాలపై నేతల మధ్య చర్చ జరిగింది. జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నేతలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మి సురేంద్ర, సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కొణతం రఘుబాబు, మన్యం జితేంద్ర గౌడ్, వీరి బోయిన గంగాధర్, ముత్యాల శ్రీనివాసులు, మాగుంట రమణారెడ్డి, పేడూరు సొసైటీ చైర్మన్ నారాయణ, గోపిరెడ్డి వెంకటేశ్వర్లు, నెల్లిపూడి సుధాకర్, కోటయ్య నాయుడు, తదితర తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన కళాంజలి శ్రీనివాస్



**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** నెల్లూరుకు చెందిన కళాకారుడు కళ్యాణ శ్రీనివాస్ చక్రవర్తి భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి సమక్షంలో శ్రీనివాస్ చక్రవర్తి పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి శ్రీనివాస్ చక్రవర్తిని వంశీధర్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ శ్రీనివాస చక్రవర్తి, ఆయన తోటి కళాకారులు భారతీయ జనతా పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

## ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ వాజ్‌పేయి జయంతి



**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ వాజ్‌పేయి శత జయంతిని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు నెల్లూరులో ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో తొలుత బీజేపీ జిల్లా ప్రధాన కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హరనాథపురం జంక్షన్‌లో ఉన్న అటల్ బిహారి వాజ్ పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా హరనాథపురం కూడలిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ వాజ్‌పేయి తెచ్చిన సంస్కరణలే ప్రస్తుతం ఈ దేశానికి దిశానిర్దేశం కల్పిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ముక్కు రాధాకృష్ణ గౌడ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలకపాటి శ్రీనివాసులు, మహిళా మోర్చా నాయకులు సుభాషిణి, బాలయ్య గౌడ్, శివకుమార్ గౌడ్, సింగంశెట్టి మురళీమోహన్, పప్పు నారాయణ, చిన్నారెడ్డి శ్రీనివాసులు, కుప్ప ప్రసన్న, అవినాష్, మస్తాన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి మండలంలో పెద్దపులి కలకలం

**ఉదయగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి నుండి బండగానిపల్లి ఘాట్ రోడ్డు లోని కనుమ భావి సమీపంలో బుధవారం మధ్యాహ్నం పెద్దపులి కనిపించినట్లు సమాచారం. ఈ సందర్భంగా బిజ్జంపల్లి గ్రామ వాసి నాయబ్, మేకల కాపరులు తెలిపారు. ఉదయగిరి పట్టణంలో షాపును నిర్వహిస్తూ పనులు ముగించుకుని మరి కొంత మంది సమయంలో తన బంధువుతో కలిసి తిరిగి స్వగ్రామానికి పయనమైన సమయంలో ఘాట్ రోడ్డుపై కనుమ భావి మలుపు వద్ద తమ మోటార్ బైకుకు 5 మీటర్ల దూరంలో రోడ్డుకు అడ్డంగా పెద్దపులి పడుకొని ఉందని, తమను చూస్తానే లేచి తలను విదిలించి మెల్లగా అడవిలోకి జారుకుందని తెలిపారు. దానిని కళ్ళారా చాలా దగ్గరగా చూశామని, అది ఖచ్చితంగా పెద్దపులి అని నిర్ధారణగా చెప్పారు. దాని ఎత్తు మూడున్నర అడుగులు పొడవు నాలుగున్నర పైగా ఉందని తెలిపారు. పులిని చూసిన వెంటనే ఘాట్ రోడ్డుపై బైక్‌పై వెళ్తున్న వారికి పులి దర్శనం భయాందోళనలకు గురైన ప్రయాణికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెనువెంటనే ఉదయగిరి రేంజ్ అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని ఆ ప్రాంతంలో పెద్దపులి పాదముద్రల పరిశీలన చేశారు. అటువైపు ప్రయాణం చేసేవారిని అప్రమత్తం చేశామని తెలిపారు. అలాగే అటవీ శాఖ అధికారులు ఘాట్ రోడ్డుపై ప్రయాణించే ప్రజల వాహనదారులను అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. పాద ముద్రలు ల్యాబ్‌కు పంపామని తెలిపారు. అలాగే నీటి కుంటల వైపు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేశామని కూడా తెలిపారు. బహుశా గత రెండు నెలల కిందట మర్రిపాడు మండలంలో సంచరించిన పెద్దపులి అయి ఉండవచ్చని అంచనా వేస్తున్నాం, ఆ పెద్దపులి తిరిగేందుకు మన కొండన 60 కిలోమీటర్ల దూరం ఉండాలని ఆ పులి అనువైన చోటనే ఉంటుందని అటవీశాఖ అధికారులు తెలిపారు.

## పేద పిల్లలకు విందు ఏర్పాటు చేసిన వెంకటేష్



**కావలి,డిసెంబర్ 25 ప్రభాతవార్త :** కావలి పట్టణ నివాసులు వడ్డి వెంకటేష్, సంతోషం(లేట్) దంపతులు మనవుడు వృత్తిరిత్యా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వారి కుమారుడు కోడలు వడ్డి, చైతన్య సిఈఓ(సివిసిటిఆర్పి) సురేఖ దంపతుల కుమారుడు వడ్డి,భవిన్ పుట్టినరోజు సందర్భంగా గురువారం సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకొంటున్న పేద విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేయడతో పాటు పేద విద్యార్థుల మధ్య కేక్‌కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ కార్యాలయంలోని పిల్లల మధ్య మనవడు పుట్టినరోజును నిర్వహించిన దాత వెంకటేష్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పుట్టినరోజు జరుపుకుంటున్న వడ్డి బవిన్‌కు సంయుక్త సేవాసంస్థ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. దాత వడ్డి వెంకటేష్ తన ఇంటిలో జిరగే శుభకార్యాల సమయంలో సంయుక్త సేవా సంస్థ ద్వారా 6సంవత్సరాల నుంచి పేదలకు సంయుక్త సేవాసంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డి వెంకటేష్, వడ్డీ విక్రమ్ స్రవంతి, వసంత, పృధ్వి, స్వాతి మరియు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వీట్ బాక్సులు పంపిణీ



**సీతారామపురం డిసెంబర్ 25 ప్రభాతవార్త :** క్రిస్మస్ పండుగ సందర్భంగా మండలంలోని అన్ని చర్చలకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సమకూర్చిన స్వీట్ బాక్స్‌లను మండల టిడిపి నాయకులు పంపిణీ చేశారు. గురువారం మండలంలోని గుండుపల్లి హరిజనవాడలో ఉన్న చర్చికి టిడిపి మాజీ మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, గ్రామ కమీటి అధ్యక్షులు సరికుండ యువరాజులు స్వీట్ బాక్స్‌లు అందించారు. ఈ సందర్భంగా చర్చలు పాదర్‌లు క్రైస్తవ సోదరులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాకు నాగేష్, కొండలరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

**బిట్రగుంట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** బోగోలు మండలంలో గురువారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. బుధవారం అర్ధరాత్రి నుండి క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గురువారం పేదలకు అన్నదానం వస్త్ర దానం నిర్వహించారు. క్రైస్తవ సోదరులకు హిందూ ముస్లిం సోదరులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రిటైర్డ్ తహసిల్దార్ జ్ఞాపకార్థం అన్నదానం



**బిట్రగుంట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు ఆదరణ కేంద్రంలో గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పుర స్కరించుకొని రిటైర్డ్ తాసిల్దార్ దాసరి ఏసుదాస్ జ్ఞాపకార్థంగా మంగమూరు ఆదరణ కేంద్రంలో, బజార్లో పేదలకు అనాథలకు భోజనం బీఎమ్ఆర్ యువసేన ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. సందర్భంగా బీఎమ్ఆర్ యువసేన అధ్యక్షులు సమీ మాట్లాడుతూ రిటైర్డ్ తాసిల్దార్ యేసుదాసు జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజేష్ గతంలో కూడా చాలా సేవా కార్యక్రమం చేసారని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్ సింహాద్రి రావు, రావినూతల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని 101 జయంతి వేడుకలు



**కోవూరు,డిసెంబరు 25ప్రభాతవార్త :** కోవూరులోని బీజేపీ కార్యాలయ ప్రాంగణంలో గురువారం భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలు మండల బీజేపీ అధ్యక్షుడు పోలిశెట్టి వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహా నీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివా ళులు అర్పించి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్ర ధానిగా ఆయన చేసిన సేవలు, అభివృద్ధి నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గాదిరాజు చక్రవర్తి, మాజీ మండల అధ్యక్షుడు వి. రఘురామయ్య, నేతలు అనిల్‌కుమార్, బాలకృష్ణ, హరి నాయుడు, జగదీష్, యశ్వంత్, న్యాయవాది రాంబాబు, తదితరులు ఉన్నారు.

## రూప్‌కుమార్‌ను సన్మానించిన కోవూరు టీడీపీ నేతలు



**కోవూరు,డిసెంబరు 25ప్రభాతవార్త :** నెల్లూరు ఇన్‌చార్జి నగర మేయర్‌గా బాధ్యతలు స్వీకరి ంచిన పి. రూప్‌కుమార్ యాదవ్‌ను గురువారం కోవూరు టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ చెంబేటి పెంచలయ్య ఆధ్వర్యంలో శాలువా, పూలమొక్కతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేతలు సీహెచ్ చిన్నయ్య, బాల రవి, ఎం. సుధాకర్, ఎన్. వెంకట్, పి. రవిచంద్ర, తదితరులు ఉన్నారు.

## నేడు ఉపాధి హామీ గ్రామ సభలు



**కోవూరు,డిసెంబరు 25ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నూతనంగా తీసుకువచ్చిన వికసిత్ భారత్ రోజ్‌ఘర్ మరియు అజరికా మిషన్ చట్టం 2025 సంబంధించి అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ చట్టంలోని కీలక నిబంధనలు చట్టబద్ధత హక్కులపై శ్రామికులకు , ప్రజలకు గ్రామ సభలో అవగాహన కల్పించడమే కాకుండా చర్చించడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ గ్రామ సభలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకో వాల న్నారు.

## క్రీస్తు బోధించిన ప్రేమ శాంతి మానవాళికి అవసరం



**కోవూరు,డిసెంబరు 25ప్రభాతవార్త :** కోవూరులోని పీవీఎం సెంట్రల్ బాప్టిస్ట్ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ దినకర్ మాట్లాడుతూ క్రీస్తు యొక్క బోధనలు ప్రపంచానికి ఎంతో అవసరమన్నారు. ఆయన బోధించిన ప్రేమ, శాంతి నేడు మానవాళికి అవసరం అయ్యాయన్నారు. అనంతరం క్రీస్తు గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ విజయభాస్కర్, అధ్యక్షులు సుభాషిణి, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల్లో క్రీడా స్ఫూర్తిని నింపడమే లక్ష్యం

**– వీల్ చైర్ రగ్బీ అసోసియేషన్ ఆఫ్ ఏపీ**



**నెల్లూరు రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త :** విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొ ందించడమే లక్ష్యంగా వీల్ చైర్ రగ్బీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండారు దుర్గారావు తెలిపారు. నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వీల్ చైర్ రగ్బీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (రిజిస్ట్రేషన్ నెం. 470/2025) మొట్టమొదటి రాష్ట్ర సమావేశం వైస్ ప్రెసిడెంట్ చీర్ల బాబు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరు రంజేష్ కుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ షేక్ మహబూబ్ సాహెబ్ (డౌలాభాష) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీని ప్రకటించి క్రీడాకారులను పరిచయం చేశారు. అనంతరం వీల్ చైర్ రగ్బీ, సిట్టింగ్ క్రికెట్, సిట్టింగ్ వాలీబాల్ క్రీడాకారుల నైపుణ్యాలను పరిశీలించారు. రాష్ట్ర కమిటీకి ఎన్నికైన నెల్లూరుకు చెందిన ముగ్గురు దివ్యాంగ క్రీడాకారులను సన్మానించి అభినంది ంచారు. ఈ సందర్భంగా బండారు దుర్గారావు మాట్లాడుతూ, వీల్ చైర్ రగ్బీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా వీల్ చైర్ రగ్బీ క్రీడను విస్తరింపజేస్తామని తెలిపారు. అన్ని జిల్లాల్లో జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి ప్రతిభ కలిగిన దివ్యాంగ క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చి ప్రభుత్వం నుంచి వసతులు, క్రీడా పరికరాలు, ప్రోత్సాహకాలు అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ జిల్లా సెక్రెటరీ కటారి యాదగిరి, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, దివ్యాంగ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు,డిసెంబరు 25ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వైభవంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దాసరరాజు హిమవతి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## సింహపురి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ షేక్ నయమతుల్లా ఆధ్వర్యంలో నెల్లూరులోని 24వ డివిజన్ కల్లూరుపల్లి, హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు సాయి సేవా సదనము వృద్ధుల ఆశ్రమం నందు గురువారం అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ నయమతుల్లా మాట్లాడుతూ సింహపురి సోషల్ సర్వీస్ ద్వారా ప్రతినెల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాబోయే రోజుల్లో సింహపురి సోషల్ సర్వీస్ ద్వారా మరియన్నో సేవలు చేపడతామని తెలియ జేశారు.

## నడిరోడ్డుపై వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** నగరంలోని కనకమహల్ సెంటర్ వద్ద గల ఓ షాపింగ్ మాల్ ఎదుట పట్టపగలు అందరూ చూస్తుండగా ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం వడ్డేశ్వరం గ్రామానికి చెందిన అమీర్‌వలి వృత్తిరీత్యా బేల్దారి మేస్త్రి. ఆయన బేల్దారి పనుల నిమిత్తం నెల్లూరుకు వచ్చారు. ఇక్కడ పని దొరకకపోవడంతో మానసిక ఆందోళనలో ఉదయం 10.30 గంటల సమయంలో నగరంలోని సిఎంఆర్ షాపింగ్ మాల్ ముందు మెయిన్ రోడ్ ఒక చిన్న కత్తితో తన మెడ, కడుపు భాగాల్లో తానే కోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఈ ఘటనపై 112 కాల్ అందగానే సంతపేట పోలీస్ స్టేషన్ సీఐ వైవి సోమయ్య తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, అమీర్ వలిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా లేదని వైద్యులు తెలిపారు. సంఘటన విషయం బాధితుని కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. నడిరోడ్డుపై పట్టపగలు జనసమ్మర్థం ఉన్న ప్రాంతంలో వ్యక్తి కత్తితో తనకు తానే ఆత్మహత్యకు పాల్పడుతూ ఉండడాన్ని పాదచారులు, బైక్‌లపై వెళ్లేవారు గమనిస్తున్నప్పటికీ ఎవరు అతన్ని అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడం విచారకరం.

## ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్య ఎంసెట్ అకాడమీ ప్రారంభం



**కావలి,డిసెంబర్ 25 ప్రభాతవార్త :** కావలి క్రిస్టియన్ పేట మూడవలైన్‌లో ఉన్న గీతాంజలి జూనియర్ కళాశాల నందు గురువారం శ్రీ సుబ్రమణ్యం ఎంసెట్ అకాడమీని శ్రీ సుబ్రహ్మణ్య విద్యాసంస్థల డైరెకటర్ బి.సురేంద్రరాజు ప్రారంభించడం జరిగింది. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సురేంద్రరాజు మాట్లాడారు 2023వ సంవత్సరంలో శ్రీ సుబ్రహ్మణ్య విద్యాసంస్థలను వింజమూరులో స్థాపించడం జరిగిందన్నారు. ప్రారంభించిన మొదటి సంవత్సరం నుండి అత్యుత్తమ ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. మేము ఏర్పాటు చేసిన ఎంసెట్ అకాడమీనందు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అత్యుత్తమ విద్య బోధనలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అకాడమిలో చేరిన విద్యార్థులందరూ ఎంసెట్‌లో ఇతర కోర్సుల్లో మంచి ర్యాంకులు సాధించి శ్రీ సుబ్రహ్మణ్య విద్యాసంస్థలను ఒక బ్రాండ్‌గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పట్టణంలో కూడా అత్యుత్తమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఎంసెట్ అకాడమీని ప్రారంభించడంసంతోషంగా ఉందన్నారు. విజయాలకు కేరాఫ్‌గా ఏర్పాటు చేసిన ఈ విద్యాసంస్థలో ప్రతి విద్యార్థికి మంచే జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గీతాంజలి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సాయికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పేదలకు దుప్పట్లు పంపిణీ



**విడవలూరు,డిసెంబర్ 25 ప్రభాతవార్త :** మండలం కేంద్రంలో ఉన్న తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ పండుగ వేడుకలు క్రిస్టియన్ పెద్దలు, సోదరులు, సోదరీమణులు ఘనంగా నిర్వహి ంచారు. కరుణ, ప్రేమ,సహనం, దయాగుణం కలిగిన ఏసుక్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. ప్రతి కార్యంలోనూ త్యాగం ఆయన చూపిన బాటని ప్రతి ఒక్కరూ క్రీస్తుమార్గంలో పయనించి సంతోషంగా జీవిస్తున్నామని ప్రార్థనలు చేశారు. అంతకముందు చర్చిలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం పేదలకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పి.లోకరాజు, సంగస్తులు పాల్గొన్నారు.

## నేడు రంగా 37వ వర్ధంతి కార్యక్రమం



**కావలి,డిసెంబర్ 25 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం కుల,మత ప్రాంతాలకతీతంగా జీవితాంతం పోరాటం చేసిన మహనేత వంగవీటి మోహన్‌రంగా 37వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు రంగా విగ్రహకమిటీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక రైతుబజార్ సెంటర్‌లో ఉన్న రంగా కాంస్య విగ్రహం వద్ద నివాళులర్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో కుల,మత ప్రాంతాలకు అతీతంగా రంగాగారి అబిమానులు పెద్దఎత్తున పాల్గొని నివాళులర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రాపూరులో ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి



**రాపూరు,డిసెంబరు25ప్రభాతవార్త :** భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బీహార్ వాజ పేయి జన్మదిన వేడుకలు గురువారం రాపూరులో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారత దేశ ప్రధానిగా ఆయన చేసిన పలు సంస్కరణలు ఈ సందర్భంగా మండల బిజెపి ఆధ్య క్షుడు దూడల పెంచలయ్య కోనియాడారు. దేశంలో స్వర్ణ చతుర్భుజ రహదారుల సృష్టికర్త, భారత దేశాన్ని అణదేశంగా తయరు చేసిన ఘనత వాజ్‌పేయ్‌కి దక్కుతుందని ఆయన కోనియాడారు. దేశ హితం కోసం పనిచేసిన వారు జనసంఘ్ నుంచి బిజెపి నిర్మాణం వరకు ఈ దేశ సంస్కృతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయ్ అని ఆయన తెలిపారు. అందువల్ల ఆ మహానేత జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సంగా జరుపుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిక్కమనేని వెంకటరత్నం నాయుడు, మనుబోలు ప్రసాద్, కరిపెం సుబ్రమణ్యం, తిరుపతి జనార్ధన్, కసుమూరు శ్రీనివాసులు తది తరులున్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు పాల్గొన్న బిషప్ అంటోని దాస్



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండలంలోని కామాక్షి నగర్ పరిధిలో ఉన్న అవర్ లేడీ ఆఫ్ ఫాతిమా మాత చర్చిలో, మరియు కోడూరు బీచ్‌లో ఉన్న ఫాతిమా మాత పుణ్యక్షేత్రంలో, గ్రామాల్లో ఉన్న ఇతర చర్చిలలో, క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘన ంగా నిర్వహించారు. కరుణామయుడు,శాంతి దూత యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామస్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం ప్రత్యేక ప్రార్థనలు. సాయంకాలం గూడూరు హరిజనవాడ నుంచి చర్చి వరకు సప్పరాన్ని ఊరేగించారు. యేసుక్రీస్తు జన్మను ప్రతిబింబించే సప్పరంతో గ్రామ వీధుల గుండా భక్తులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగింపుగా చర్చికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామమంతా భక్తి వాతావరణంతో మార్మోగింది. చర్చిలో నిర్వహించిన ప్రత్యేక క్రిస్మస్ ప్రార్థనలకు బిషప్ అంటోని దాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు క్రిస్మస్ సందేశాన్ని అందిస్తూ, ప్రేమ, క్షమ, సేవ, ఐక్యత వంటి క్రైస్తవ జీవన విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడమే యేసుక్రీస్తు బోధనల సారమని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులు యేసుక్రీస్తు జననం, క్రిస్మస్ సందేశాన్ని ప్రతిబింబించే గీతాలు, నృత్యాలు ప్రదర్శించారు. వాటిని బిషప్ ఆసక్తిగా వీక్షించి చిన్నారులను అభినందించారు. భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రిస్మస్ వేడుకలకు గ్రామంలోని క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో శాంతి, ఆనందం, ఆధ్యాత్మిక ఉల్లాసం వెల్లివిరి సినట్లు స్థానికులు తెలిపారు.

## ఘనంగా అటల్ బీహారి వాజ్‌పాయి 101 జన్మదిన వేడుకలు



**బుచ్చి డిసెంబర్ 25 ప్రభాతవార్త** భారతరత్న, భారత మాజీ ప్రధాన మంత్రిఅటల్ బీహారి వాజ్‌పాయి 101 జన్మదిన వేడుకలు బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలో ఘనంగా నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారతదేశం అంతా శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చ కార్యదర్శి చేవూరు వినయ్ నారాయణ, జిల్లా ఉపాధ్యాక్షులు కాసా శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ఆలూరు నాగమణి, జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి మోహన్‌బాబు, ఎస్‌సి మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు గోళ్ళ నర్సంహులు, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు పార్లపల్లి మహేష్‌నాయుడు,సీనియర్ నాయకులు కోపోలు మస్తానయ్య, సీనియర్ నాయకులు ఇనుగూరు బాలయ్య,రూరల్ బ్యాంకు డైరక్టర్ మాచవరం శ్రీనివాసులు, సరాబుపెంచలస్వామి, తిరువల్లూరు మోహనకుమార్, గంగపట్నం శ్రీనివాస్ తేజ,అర్బన్ మహిళామోర్చ అధ్యక్షురాలు జడపల్లి రమణమ్మ, అర్బన్ ఉపాధ్యాక్షులు యారాశి రామారావు, అర్బన్ కార్యదర్శి గాదంశెట్టి సురేష్, బొందిలి షాలినిరాణి, బిజెవైఎం అర్బన్ అధ్యక్షులు తానా మణికంఠ, మహిమలూరు శ్రీనివాసులు, తాళ్ళపాళెం నారాయణస్వామి, మద్దలూరు శ్రీకాంత్, బిజెపినాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## దేశానికి సుపరిపాలన అందించిన మహనీయుడు వాజ్‌పాపేయి



**కావలి,డిసెంబర్ 25 ప్రభాతవార్త :** భారత దేశానికి సుపరిపాలనను అందించి అసమానమైన దేశ భక్తితో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత మాజీ ప్రధాని భారతరత్న అటల్‌బిహార్ వాజపేయి బిజెపినేతలు తెలియజేశారు. ఆయన జ యం తి సందర్భంగా గురువారం బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రప టానికి ఘన నివాళుల ర్పించారు.నాయకులు మాట్లాడుతూ ఆటల్ బిహార్‌వాజ్పేయి 1924 గ్వాలియర్‌లో జన్మించారన్నారు. మూడు పర్యాయాలు భారత ప్రధానిగాపనిచేశారు. 1996లో 13రోజులు ప్రధానిగా పనిచేశారన్నారు. ఆ తరువాత 1998-99లో 13నెలలు పాటు ప్రధానమంత్రిగా వ్యవహరిం చారన్నారు. 1999నుంచి 2004వరకు ఐదేళ్ళపాటు ఆయన పూర్తికాలంలో ప్రధాన పదవిలో ఉన్నారన్నారు. బిజెపి పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన వాజ్‌పేయి పూర్తికాలంపాటు ప్రధానిగా కొనసాగిన తొలి కాంగ్రెస్సేతర ప్రధానిగా రికార్డు సృష్టించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాకు కమల, జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జిల్లా కోశాధికారి సివిసి సత్యం, పట్టణ అధ్యక్షులు మంద కిరణ్‌కుమార్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే అద్భుతమైన అవకాశాలు



**కావలి,డిసెంబర్ 25 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎనిమిదవ ఏపి అంతర్‌జిల్లాల సీనియర్ షూటింగ్‌బాల్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. 18జిల్లాల నుంచి హాజరైన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పాండురంగారావు పాల్గొని మాట్లాడారు. షూటింగ్‌బాల్ క్రీడ ఆంధ్రప్రదేశ్‌లో రోజు రోజుకి ఎంతో అభివృద్ధి చెందుతుందని క్రీడను అభివృద్ధి చేయ డానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులని, క్రీడా ప్రేమికులను అభినందించాల్సి నవిషయం అని తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రమేష్‌బాబు, ప్రిన్సిపాల్ టివి.రావు, క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తమ కళాశాలలో చదువుతోపాటు క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత కల్పిస్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు రమణయ్య క్రీడాకారులు అద్భుతంగా రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉటుందని క్రీడలవల్ల ప్రభుత్వ ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుశరాముడు మాట్లాడుతూ అత్యంత క్రీడా ప్రతిభగల క్రీడాకారులను రాష్ట్ర జట్టుగా ఎంపిక చేసి మహరాష్ట్రలోజనవరి నెలలో జరగబోయే44వజాతీయస్థాయిషూటింగ్‌బాల్ పోటీల్లో పాల్గొని ఏపిజట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కిరణ్‌కుమార్, జయరావు, నాగరాజు, విజయ్‌కుమార్, నరేష్‌బాబు, వేణుగోపాల్, గణేష్, పోటీల నిర్వాహకుడు మురళీ టెక్నికల్ డిపార్ట్‌మెంటు హరి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధికార ప్రతినిధిగా తటపర్తి రమేష్



**కావలి,డిసెంబర్ 25 ప్రభాతవార్త :** కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఏపి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి తటపర్తి రమేష్ కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధిగా నియమించడంజరిగింది. ఈసందర్భంగా తటపర్తి రమేష్‌కు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పటటణ ప్రముఖులు, అభిమానులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మిత్రులు తదితరులు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ఆయన సేవలు మరింత ఉపయోగపడతాయనే అశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తటపత్తి రమేష్ మాట్లాడారు. ఎమ్మెల్యే దగుమాటి ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిడిడి దివాకర్‌ను సత్కరించిన బోట్లగుంట



**కావలి,డిసెంబర్ 25 ప్రభాతవార్త :** ఏడు రాష్ట్రాల క్రిష్టియన్ సంస్థల అధినేత రెవ జిడిడి దివాకర్ ఆధ్వర్యంలో కావలి ఏబిఎం కాంపౌండ్‌లోని జోలూయిస్ సెంట్రల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు క్రిస్మస్ వేడుకలు గురువార ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిడిడి దివాకర్ ఆహ్వానం మేరకు టిడిపి సీనియర్ నాయకులు, తెలుగు రైతు పార్లమెంటు ఉపాధ్యక్షులు బోట్లగుంట శ్రీహరినాయుడు, చర్చికి వెళ్ళి ఆయనను దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించి క్రిస్మిస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## బీద రవిచంద్రకి, చేజర్ల వెంకటేశ్వరరెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఇన్‌చార్జి మేయర్



**నెల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలను స్వీకరిస్తున్న ఎమ్మెల్సీ బీద రవిచంద్రకిహృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నగర ఇన్‌చార్జి మేయర్ రూప్‌కుమాయ్ యాదవ్.నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను స్వీకరిస్తున్న చేజర్ల వెంకటేశ్వరరెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నగర ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్.

## సోమిరెడ్డినీ కలిసిన బీద రవిచంద్ర



**నెల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త -వైద్యం** సర్వే పల్లి శాసనసభ్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అల్లీపురంలో మర్యాదపూర్వ కంగా భేటీ అయిన నెల్లూరు జిల్లా టీడీపీ నూతన అ ధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీద రవి చంద్ర యాదవ్, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి. జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతంపై సమాలోచనలు. బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డికి శుభా కాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి.

## బీద రవిచంద్రను కలిసిన టీడీపీ నాయకులు



**సైదాపురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా పార్టీ కార్యాలయంలో గురువారం బీదరవిచంద్ర ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను మండలమాజీ టీడీపీ అధ్యక్షులు కట్టామోహన్ కృష్ణారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి, మురళీరాజులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా నూతన టీడీపీ ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డిని కలిసి వారు శుభాకాంక్షలు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు

### - వేదగిరిలో నూతన సంవత్సరం నుంచి ఉచిత దర్శనాలు





**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండలంలోని శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం(నరసింహకొండ) వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతోంది. 30న వైకుంఠ ఏకాదశి నాడు భక్తులకు ఎలాంటి అసౌక్యం కలగకుండా వైకుంఠ ద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత శంకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన నంసింహ కొండపై ఉన్న తన కార్యాలయంలో ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడారు. 30న వైకుంఠ ద్వార దర్శనం, జనవరి 1న నూతన సంవత్సరం సందర్భంగా అధిక సంఖ్యలో రానున్న భక్తులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక క్యూలైన్‌లతో పాటు పారిశుధ్యం, తాగునీరు, వైద్యం, నిరంతర విద్యుత్ సౌకర్యం, మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ప్రత్యేకించి ఏడు కోనేరుల వద్ద అగ్ని మాపక దళానికి చెందిన గజ ఈతగాళ్లతో అనునిత్యం అప్రమత్తంగా ఉండేలా ప్రణాళికలు సిద్దం చేశామని వివరించారు. వీఐపీలు, వీవీఐపీలు ఎందరు వచ్చినా సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం సులభంగా అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు జనవరి 1వ తేదీ నుండి 10 రూపాయలు టికెట్ రద్దు చేసి పూర్తి స్థాయి ఉచిత దర్శనాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

## కోవూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కోవూరు, డిసెంబరు25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రధాన చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు మండల కేంద్రంలో ఉన్న శారాబిలాక్ మెమోరియల్ సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రె వరెండ్ ఏవీ రమణయ్య మాట్లాడుతూ క్రీసు జననం లోకానికి ఎంతో ఆదర్శనీయమన్నారు. పాపులరు రక్షించేందుకే ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించారని ఆయన వివరించారు. ఆయన రాక త్వరలో రానున్నందని ఆయన అడుగుజాడల్లో నడుచుకొనేందుకు ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడుచుకోవాలన్నారు. అర్ధరాత్రి నుంచి పలు చర్చిల్లో యువతీయువకులు క్రీస్తు పుట్టుక గురించి గీతాల రూపంలో చెప్పారు. ప్రతి కుటుంబం క్రీస్తును విశ్వసించుట ద్వారా సుఖశాంతులు కలుగుతాయని భక్తులకు సందేశం ఇచ్చారు. విశ్వాసులు క్రీస్తు ఏసును కలిగిన మనస్సును కలిగి ఉండాలని బోధించారు. అదేవిధంగా తనను తాను తగ్గించుకున్న వారు హెచ్చింపబడతారని తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా వివిధ ప్రదేశాల్లో ఉన్న కుటుంబ సభ్యులు ఒక్క దగ్గర చేరి పండుగను ఎంతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ డి. రాజేష్, చైర్మన్ రత్నానందరావు , వైస్ చైర్మన్ ఎం. ఫ్రాన్సిస్, కార్యదర్శి మోహన్ , కోశాధికారి కుమార్, చర్చి సభ్యులు ఉన్నారు.

## కరెంటోళ్ల జనబాటను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,డిసెంబరు 25ప్రభాతవార్త :** ఏపీఎస్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో చైర్మన్ , మేనేజ్‌మెంట్‌ల ఆదేశాల మేరకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీనిని ఆయా ప్రాంతాల ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నాట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి అన్నారు. కోవూరులోని ట్రాన్స్‌కో ఈఈ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ . ఈ జనబాట కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సంబంధిత సమస్యలను స్వయంగా పరిశీలించి అక్కడికక్కడే వాటిని సంబంధిత యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఈ జనబాట ఉద్దేశం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం, విద్యుత్ సమస్యలను గుర్తించి వాటిని తక్షణ పరిష్కారం చేయడమే ప్రధాన ఉద్దేశమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కోవూరు ఏపీఎస్‌పీడీసీఎల్ డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలు ఈ జనబాట కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన పథకంపై విద్యుత్ వినియోగదారులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని సౌర విద్యుత్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి అన్నారు. కోవూరులోని ట్రాన్స్‌కో ఈఈ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేకమైన దృష్టి సారించిందన్నారు. దీనికి సంబంధించి అన్ని ప్రాంతాల్లో తమ విద్యుత్ సిబ్బంది, అధికారుల సహకారంతో అవగాహన సదస్సులను నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఈ సౌర విద్యుత్ వలన వారికి విద్యుత్ ఆదా కావడమే కాకుండా ఆదాయంతో పాటు మెరుగైన విద్యుత్ సేవలు వారికి అందుతాయన్నారు. మూడు కిలోవాట్‌ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునేందుకు 1.60 లక్షలు ఖర్చు అయితే అందులో 78 వేలు రాయితీగా వస్తుందన్నారు. దీని వలన వాతావరణం కూడా ప్రశాంతంగా ఉండి ఇంధన వనరుల పరిరక్షణకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సౌర విద్యుత్ ప్రాజెక్టు ద్వారా నెలకు సుమారు 300పైగా యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అ ఇటువంటి మంచి పథకాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. దీనికి సంబంధించి విద్యుత్ వినియోగదారులకు సందేహాలు ఉంటే స్థానికంగా ఉన్న మా శాఖ ఏఈలను కానీ, సిబ్బందిని కానీ సంప్రదించాలన్నారు.

## రాపూరును నెల్లూరులో కొనసాగించాలంటూ ప్రార్ధనలు



**రాపూరు,డిసెంబరు25ప్రభాతవార్త** రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలంటూ గురువారం పలు ప్రార్ధనా మందిరాలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రాపూరు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చెన్ను సోదరులైన పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డిల ఆధ్వర్యంలో రాపూరు లోని పలు చర్చిలలో, స్థానికంగా వున్న హజరత్ సయ్యద్ షావలి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెఎసీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు సర్పంచ్‌లు, యంపీటీసిలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గోన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు






**బుచ్చి డిసెంబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగాపట్టణంలోని లెమెన్స్ ఇవాంజెలికల్ పెలోషిప్ ప్రార్ధన మందిరంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు తొలుత యువకులు ప్రత్యేక క్రిస్మస్ గీతాలను ఆలపించారు. అతంతరం పాస్టర్ జయరావు క్రిస్మస్ వర్తమానాన్ని చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నశించిన దానిని రక్షించడానికి ఏసు క్రీస్తు ప్రభువు ఈ లోకంలోనికి శరీరధారిగా వచ్చారని తెలిపారు,ఆయన రాక ఈ లోకానికి ఎంతో శుభమన్నారు. ప్రజల భారాన్ని దేవుడు యేసు క్రీస్తుపై మోపి అనేకులకు విమోచన కలుగ జేశారని తెలిపారు.నేడు ప్రపంచ వ్యాప్తంగా సంతోషంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. అనంతరం విశ్వాసులకు స్వీట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడులు



**సైదాపురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త** మం డల పరిధిలోని పెరుమాళ్ళపాడు గ్రామ సమీ పంలో ఉన్న పొలాల్లో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై సైదాపురం ఎస్సై కాంతి కుమార్ తన సిబ్బందితో కలిసి గురువారం దా డులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పెరుమాళ్ళపాడు గ్రామ సమీ పంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారని సమా చారం రావడంతో వెంటనే తన సిబ్బందితో కలి సి దాడులు నిర్వహించడం జరిగిందని చెప్పా రు. ఈ దాడుల్లో తొమ్మిది మంది జూదగాళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఒక కోడిని రూ.3320 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. నగదు సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన అన్నారు. సైదాపురం మండలంలో ఎవరైనా పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## సండే మార్కెట్ క్యాలెండర్-2026 ఆవిష్కరణ




**నెల్లూరు,డిసెంబరు25 ప్రభాతవార్త-విద్య** గురువారం సాయంత్రం నగరంలోని స్థానిక పురమందిరం రీడింగ్ రూంలో సండే మార్కెట్ క్యాలెండర్-2026ను ఆవిష్కరించారు. విజ్ఞాన ప్రచురణలు,అభ్యుదయ రచయితల సంఘం(అరసం), సాహితీస్రవంతి, నెల్లూరు రచయితల సంఘం (నెరసం), పెన్నా రచయితల సంఘం (పెరసం), తెలుగురాషోద్యమ సమితి నేతలు సంయుక్తంగా ఈ క్యాలెండర్ ఆవిష్కరణలోపాల్గొని ఆవిష్కరించారు. పుస్తకాల ప్రాముఖ్యతను,విశిష్టతను నేటి తరానికి తెలిసేలా తమ క్యాలెండర్ రూపొందించటం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగిశెట్టి శివకుమార్, సుబ్బారావు, జి.మాల్యాద్రి, ఎ.జయప్రకాష్, అవ్వారు శ్రీధర్‌బాబు, మంచి కంటి , జి.సుభద్రాదేవి, హఫీజుద్దీన్, శరవన్, సెంధిల్, పి.కొండమ్మ, పసుపులేటి యానాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెనుశిల లక్ష్మీనృసింహుని క్యాలెండ్ ఆవిష్కరించిన ఎమ్మేల్యే



**రావూరు, డిసెంబరు25ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వెంకటగిరి ఎమ్మేల్యే కురుగొండ్ల రామకృష్ణ గురువారం నెలూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి ఆలయం భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. నిత్య పూజలు, వార్షిక బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలతో ఈ పెనుశిల క్షేత్రం రాష్ట్ర వ్యాప్తంగా పేరుగాంచిందన్నారు. ఆలయ క్యాలెండర్ ద్వారా భక్తులకు స్వామి వారి ఆలయంలో వివిద పర్వదినాలలో స్వామి వారికి జరిగే పూజా కార్యక్రమాలు పోందుపరచడం అభినందనీయమన్నారు. ఈ క్యాలెండర్‌లో స్వామి వారి ఆలయ చరిత్ర, తదితర విషయాలను క్షుణ్ణంగా పోందుపరిచినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళల తన వంతు కృషి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆలయ డిప్యూటీ కమీషనర్ పొరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి తదితరులున్నారు.

## టిడిపి తిరుపతి జిల్లా కమీటిలో దాచూరు సర్పంచ్



**కలువాయి డిసెంబర్ 25 ప్రభాతవార్త** కలువాయి మండలం దాచూరు సర్పంచ్ రాజుల అనురాధా శ్రీనివాసులరెడ్డికి తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా కమీటిలో పార్లమెంట్ అధికార ప్రతినిధిగా చోటు లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు వెంకటగిరి శాసనసభ్యులుకురుగొండ్ల రామకృష్ణ తనపైన ఉంచిన నమ్మకాన్న వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తాననిఈ సందర్భంగా ఆయన పేర్కున్నారు.

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన చల్లా



**వింజమూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం బీసీవర్గాల పట్ల అభిమానం ఉందని దానికి నిదర్శ నంగా బీసీ నాయకుడు ఎమ్మె ల్సీ అయిన బీద రవిచంద్రను నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం బీద ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం బీసీ వర్గాలకు పార్టీ ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పడానికి ఇది ఉదాహరణగా చూడవచ్చు అన్నారు. అంతే కాకుండా బీసీ వర్గంలో అనేక మందికి నామినేటెడ్ పదవులు కూడాఇచ్చారని తెలిపారు. బీద రవిచంద్ర తెలుగుదేశం పార్టీకి నిర్విరామ కృషి చేసి పార్టీ విజయానికి కృషి చేశారన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ పదవిని అప్పగించినందుకు ప్రభుత్వ అధినేతకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రవిచంద్ర జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వంలో సమర్ధవంతమైన కృషి జరగలేదని ఆవాభావాన్ని వ్యక్తం చేశారు.వెంట కొండపల్లి వెంకటేశ్వర నాయుడు, గురజాల వెంకట రమణయ్య, యారం కృష్ణయ్య, చిలకల వెంకటరెడ్డి, మహబూబ్ భాషా తదితరులు ఉన్నారు.

## శ్రీసాయినాధుని ఆలయంలో ప్రత్యేకపూజలు,పుష్పాలంకరణ



**నెల్లూరు,డిసెంబరు25 ప్రభాతవార్త-విద్య** గురువారం నగరంలోని స్థానిక నజీర్‌తోటలో ఉన్న శ్రీషిరిడీ సాయిబాబా మందిరంలో ఆలయ గౌరవాధ్యక్షులు శేగుషణ్ముఖరావు, అధ్యక్షులు దేవరాల సుబ్ర హ్మణ్యం ఆధ్వర్యంలో బాబాకి విశేష పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి బా బాకి అభిషేకాలు, విశేష పూజలు గావించారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం విశేష పుష్పా లంకరణ, పల్లకి సేవచేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి తీర్ధ ప్రసాదాలను స్వీకరించి తరించారు. ఉభయకర్తలుగా సుశీలమ్మ, పేరూరి శ్రీనివాసులు, పూర్ణిమ, అఖిల్, వెంకట్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో శేగు మహేంద్ర, జయరామయ్య, కండే సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ జిల్లా ఉపాధ్యాక్షులు ఎంవి శేషయ్యను ఘనంగా సన్మానించిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా దంపతులు



**బుచ్చి డిసెంబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలో టిడిపి సీనియర్‌నాయకులు ఎం.వి శేషయ్య కి తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులుగా ఎంపికైన సందర్భంగా కేకున్ కట్ చేయించి మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా,మురళీ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు శేషన్న టిడిపిలో చాలా కష్టపడ్డారని అటువంటి వ్యక్తికి ఈ పదవి ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వారు ఎంపి వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డికి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ యరపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్,మైనార్టీ నాయకులు పఠాన్ మహబూబాషా, క్లస్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు, నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణా, కౌన్సిలర్ రహమత్, దుగ్గిశెట్టి హరినాద్, బండారు వేణు, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## తెదేపా ఉపాధ్యక్షుడుగా వీరాస్వామి



కందుకూరు డిసెంబరు 25 ప్రభాతవార్త తెలుగుదేశంపార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా ఉన్నం వీరా స్వామిని నియమించారు. ఈ మేరకు తెదేపా కేంద్రకార్యాలయం ప్రకటించింది. మితభాషి, మృదు స్వభావి,అజాత శత్రువు,సీనియర్ నేత అయిన వీరాస్వామిని ఈ పదవికి ఎంపికకు కృషిచేసినందుకు పలువురు ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావుకు మండలపార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం, అడ్వకేట్ పెగడా శ్రీనివాస్‌తోపాటు పోకూరుకు చెందిన ఎస్సీనేతలు బెంజమన్‌తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.